




epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com








సంపుటి : 17 సంచిక : 177 | 05-08-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## లైఫ్ సైన్సెస్ రంగంలో చారిత్రక

# మైలురాయిగా హైదరాబాద్

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసీసీ రాజధానిగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. ఇందుకు ఇవాళ్టి ఈ కార్యక్రమమే తిరుగులేని నిదర్శనమని నొక్కిచెప్పారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని చెప్పుకొచ్చారు. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన మంత్రి శ్రీధర్ బాబుకి, జయేష్ రంజన్‌కి, పాలుపంచుకున్న అధికారులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు సీఎం రేవంత్‌రెడ్డి.

వార్త 2లో

- హైదరాబాద్‌లో టాలెంట్, లీడర్‌షిప్..
- ఇది తెలంగాణ రైజింగ్..
- బయోటెక్నాలజీ సంస్థలకు గమ్యస్థానంగా హైదరాబాద్..
- సీఎం రేవంత్‌రెడ్డి



## అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మెరుపు ధర్నా

గాంధీ విగ్రహం ముందు ధర్నాకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాలని నినాదాలు

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించిన వైనం



తెలంగాణ అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మెరుపు ధర్నా నిర్వహించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు వెంటనే నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసేందుకు అసెంబ్లీలోని ఆయన కార్యాలయానికి వెళ్లారు. అయితే, స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో వారు గాంధీ విగ్రహం వద్ద నిరసనకు దిగారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాలని నినాదాలు చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు...

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం

# కీలక సూచన

- కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే అప్పులపై వడ్డీని తగ్గించే అంశం పరిశీలిస్తామని హామీ
- ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం తెలంగాణ నుంచి వినతులు వచ్చాయన్న కేంద్రం
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం

వార్త 2లో



కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన తర్వాత అప్పులపై వడ్డీని తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పులు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది



## హేమంత్ సొరెన్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చిన ప్రధాని మోదీ...

ఝార?ండ్ మాజీ సీఎం శిబూ సొరెన్ కన్నుమూత

అనారోగ్యంతో ఢిల్లీలోని గంగా రామ్ ఆసుపత్రిలో తుదిశ్వాస

ఆసుపత్రికి వెళ్లి నివాళులర్పించిన ప్రధాని నరేంద్ర మోదీ

హేమంత్ సొరెన్ కు పరామర్శ

వార్త 2లో

## కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడు: తేల్చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్

- కాళేశ్వరం అక్రమాలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడని నిర్ధారణ
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్
- మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత
- ఎల్ టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు
- నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం

వార్త 2లో



## బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

- నిరాహారదీక్ష సందర్భంగా కవిత
- బీసీ రిజర్వేషన్ల కోసం నిరాహారదీక్షను ప్రారంభించిన కవిత
- ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలన్న కవిత

వార్త 2లో



# కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు... తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

**కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే అప్పులపై వడ్డీని తగ్గించే అంశం పరిశీలిస్తామని హామీ**

**ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం తెలంగాణ నుంచి వినతులు వచ్చాయన్న కేంద్రం**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం**

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన తర్వాత అప్పులపై వడ్డీని తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పులు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది.తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమా ధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణల పునర్వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని తెలిపారు. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికిల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయని వెల్లడించారు. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు వివిధ మార్గాల్లో నిధులు సేకరిస్తాయని, వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే 2024 డిసెంబరుకు ఆర్ఈసీ పొడిగించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాకే రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.

# హేమంత్ సొరెన్ ను దగ్గరకు తీసుకుని ఓదార్చిన ప్రధాని మోదీ...

**ఝార?ండ్ మాజీ సీఎం శిబూ సొరెన్ కన్నుమూత**

**అనారోగ్యంతో ఢిల్లీలోని గంగా రామ్ ఆసుపత్రిలో తుదిశ్వాస**

**ఆసుపత్రికి వెళ్లి నివాళులర్పించిన ప్రధాని నరేంద్ర మోదీ**

**హేమంత్ సొరెన్ కు పరామర్శ**

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. ఆయన్ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన ఈ ఆత్మీయత అందరినీ కదిలించింది.ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సొరెన్ సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 'గురూజీ'గా పేరుగాంచిన ఆయన మరణంతో ఝార?ండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.శిబూ సొరెన్ మరణవార్త తెలియగానే ప్రధాని మోదీ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ శిబూ సొరెన్ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను, ముఖ్యంగా కుమారుడు హేమంత్ సొరెన్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నీటిపర్యంతమైన హేమంత్‌ను ప్రధాని మోదీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. శిబూ సొరెన్ మరణం తీరని లోటని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమం కోసమే శిబూ సొరెన్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆ సేవలకు ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో సొరెన్ కుటుంబానికి, ఆయన అనుచరులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

**నిరాహారదీక్ష సందర్భంగా కవిత**

**బీసీ రిజర్వేషన్ల కోసం నిరాహారదీక్షను ప్రారంభించిన కవిత**

**ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్**

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలన్న కవిత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో సగ భాగం బీసీలు ఉన్నారని... వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలనే సంకల్పంతో తాము దీక్ష చేపట్టామని చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినట్టు బీసీలకు న్యాయం చేయాలని కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడుతున్నామని... కానీ ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన కవిత... రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నాచౌక్ వద్ద కవిత 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దీక్షకు ముందు బీఆర్ అంబేద్కర్, పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... బీసీ బిల్లుపై బీజేపీ లేవనెత్తిన అనుమానాలను సీఎం రేవంత్ నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇవ్వాలని అన్నారు. ముస్లింలను మినహాయించి కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ బీజేపీ మీద నెపం నెట్టి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని సీఎం చెబితే... అప్పుడు బీజేపీ ఎందుకు ఒప్పుకోదో తామూ చూస్తామని అన్నారు. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో ప్రత్యేకంగా బిల్లు పెట్టాలని కోరారు. రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి పంపి, తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో చారిత్రక మైలురాయిగా హైదరాబాద్

**హైదరాబాద్‌లో టాలెంట్, లీడర్‌షిప్..**

**ఇది తెలంగాణ రైజింగ్..**

**బయోటెక్నాలజీ సంస్థలకు గమ్యస్థానంగా హైదరాబాద్..**

**సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసీసీ రాజధానిగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. ఇందుకు ఇవాళ్టి ఈ కార్యక్రమమే తిరుగులేని నిదర్శనమని నొక్కిచెప్పారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని చెప్పుకొచ్చారు. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన మంత్రి శ్రీధర్ బాబుకి, జయేష్ రంజన్‌కి, పాలుపంచుకున్న అధికారులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు సీఎం రేవంత్‌రెడ్డి.

## ఇది తెలంగాణ రైజింగ్..

ఇది తెలంగాణ రైజింగ్ (2047 దిశగా తాము వేసిన మరొక ముఖ్యమైన అడుగని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని ప్రారంభించారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. సంస్థ లీడర్ షిప్‌ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామని వెల్లడించారు. తెలంగాణపై నిరంతర నమ్మకం ఉంచి, అండగా నిలిచి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నందుకు పారిశ్రామికవేత్తలు-పెట్టుబడిదారులు, ప్రపంచ శ్రేణి కార్పొరేషన్లకు, కంపెనీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రంఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి.

## హైదరాబాద్‌లో టాలెంట్, లీడర్‌షిప్..

'ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్, లీడర్‌షిప్, విజన్, మంచి పాలసీ, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందింది. 2000కు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. 200కు పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి మూడు టీకాల్లో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారతదేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన - అభివృద్ధి సముదాయంగా నిలిచింది' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## బయోటెక్నాలజీ సంస్థలకు గమ్యస్థానంగా హైదరాబాద్..

'ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టుకు చేరుకున్నాం. మధుమేహం, అంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాల్లో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్ ఛేంజర్‌గా నిలిచిపోతుంది. ఎలీ లిల్లీ సంస్థ చేసిన కృషి మిలియన్ల మంది జీవితాలను ప్రభావితం చేయడంతో వారిని రక్షించడానికి తోడ్పడింది. నేను, మా ప్రభుత్వం అన్ని వేళలా మీకు అండగా ఉంటాం. పారదర్శకత, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తాం. హైదరాబాద్‌లో పని చేయబోయే ఎలీ లిల్లీ ఉద్యోగులు.. కేవలం హైదరాబాద్‌లో నివసించడం, పనిచేయడం మాత్రమే కాదు ఇప్పుడు మీరు మా కుటుంబ సభ్యులుగా మారారు. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ హెల్త్‌కేర్ భవిష్యత్తును తీర్చిదిద్దనున్నారు. మీ సహకారంతో, తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా%‰%. ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. మనమందరం కలిసి కొత్త ఆవిష్కరణలకు కృషి చేద్దాం, ప్రజల జీవితాలను మారుద్దాం, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును పునర్: నిర్మిద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడు: తేల్చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్

**కాళేశ్వరం అక్రమాలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడని నిర్ధారణ**

**ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్**

**మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత**

**ఎల్ టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు**

**నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం**

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన భారీ అవకతవకలకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత వహించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పింది. ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ మొదలుకొని ధరల సర్దుబాట్లు, కాంట్రాక్టు సవరణలు, ఆర్థిక హామీల వరకు అన్నింటిలోనూ కేసీఆర్ పాత్ర ఉందని కమిషన్ నిర్ధారించింది. ఈ మేరకు అధికారులు అధ్య యనం చేసి సిద్ధం చేసిన నివేదిక సారాంశంలో ఈ విషయాలు వెల్లడ య్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో నాణ్యతా లోపాలు, డిజైన్ల రూపకల్పన, నిర్వహణలో వైఫల్యాలు అంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్, తన తుది నివేదికను జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఆగస్టు 1న ఓ ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రూపొందించిన సారాంశాన్ని సోమవారం జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు.ఈ నివేదికలో కేవలం కేసీఆర్‌నే కాకుండా, పలువురు రాజకీయ, అధికార ప్రముఖులను కూడా బాధ్యులుగా పేర్కొన్నారు. నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఆర్థిక బాధ్యతల నుంచి తప్పుకున్నారని, మొత్తం వ్యవహారాన్ని కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)పై నెట్టేశారని కమిషన్ అభిప్రాయపడింది. అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి జవాబుదారీతనం లేకుండా అడ్డగోలు ఆదేశాలు జారీ చేస్తూ పరిపా లనా ప్రక్రియను నిర్వీర్యం చేశారని తెలిపింది. అదేవిధంగా, నాటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి.. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని అడ్డుకోగల కీలకమైన నిపుణుల కమిటీ నివేదికను తొక్కిపెట్టారని కమిషన్ గుర్తించింది. సీఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కీలక దస్త్రాలను కేబినెట్ ముందు ఉంచకుండా నిబంధనలు ఉల్లంఘించారని నివేదికలో ఉంది. కేఐపీసీఎల్ బోర్డు సభ్యులు సైతం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, నేరపూరిత విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ కాంట్రాక్టర్ ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు పొందే అర్హత లేదని, దెబ్బతిన్న ఏడో బ్లాకును సొంత ఖర్చుతో పునరుద్ధరించాలని కమిషన్ ఆదేశించింది. పలువురు చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు డిజైన్లలో లోపాలు, నాణ్యత లేమికి బాధ్యులని తేల్చింది. కాంట్రాక్టర్లకు మేలు చేసేలా తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చారని స్పష్టం చేసింది. 2023 అక్టోబర్‌లో మే డిగడ్డ బ్యారేజీ పియర్లు కుంగిపోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై 2024 మార్చి 14న జస్టిస్ ఘోష్‌తో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# గిరిజన హక్కుల కోసం పోరాడిననేత

**జార్ఖండం ఉద్యమంతో స్వరాష్ట్రం సాధించుకున్ననేత**

**ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన గిరిజన నాయకుడు**

రాంచి,

శిబూ సొరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓ៖៖) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది.శిబూ సొరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు- కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008-2009, 2009-2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004-2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సొరెన్ జనవరి 11, 1944లో జన్మించారు. నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్‌లో భాగమైన..ప్రస్తుతం జార్ఖండ్‌లో న్మించారు. ఆయన తండ్రి షోబరన్ సొరెన్. శిబు సొరెన్‌కు 15 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సొరెన్‌పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్‌లోని గోలా హైస్కూల్‌లో శిబు సొరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సొరెన్‌ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సొరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఒడిశా యూనిట్‌కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సొరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సొరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సొరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు.

1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ కె రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసొరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగ్‌పూర్, సంతల్ పరగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి..వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది. 1980లో ఏడవ లోక్‌సభ ఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ- చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. శిబుసొరెన్ మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్నిరోజులు లేక..కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు. మార్చి 2-11 2005, ఆగస్టు 27 (2008) - జనవరి 12 (2009) వరకు, డిసెంబర్ 30 (2009) - మే 31 (2010) వరకు ఆయన సిఎంగా ఉన్నారు. యుపిఎ-1 హయాంలో 2004-2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రితవర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సొరెన్‌పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయిన తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా కిడ్నాప్ మరియు హత్య కేసులో సొరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝా నోరు మూయించేందుకు అతనిని శిబు సొరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సొరెన్ ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసొరెన్‌ను నిర్దోషిగా తేల్చింది.

జూన్ 2007లో సొరెన్‌ను జైలుకు తీసుకెళుతున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన కాన్వాయ్‌పై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది. అయితే ఈ దాడిలో ఆయన తప్పించుకున్నారు. ఆయన రాజకీయ జీవితంలో అస్థిరతలు ఉన్నప్పటికీ జార్ఖండ్‌లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్యక్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమారుడు హేమంత్‌సొరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్‌లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసొరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుపుతుంది. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వారసత్వంగా నిలిచిపోతుంది.

# ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు,ఫెడరల్ స్ఫూర్తికి లోటు

## తెలంగాణ ఏర్పాటులో ఆయన తోడ్పాటు మరువలేనిది

## శిబూసోరేన్ మృతికి కెసిఆర్ సంతాపం





**హైదరాబాద్,**

జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావం మర్చిపోలేనిదని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- సమయంలో కూడా శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార్ఖండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడంతో రాష్ట్ర ఏర్పాటు- కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అనంతర కాలంలో 2022లో జార్ఖండ్‌లో శిబూ సోరెన్‌ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు

## శిబూసోరెన్ మృతికి కెటిఆర్ సంతాపం

**హైదరాబాద్,**

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించింద న్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరేన్ కన్నుమూత

## ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్

## సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ



**రాంచి,**

ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు.







ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు-ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

# తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

## ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా

## భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్

**తిరుమల,**

టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టె-క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.



# రఘురామపై కానిస్టేబుల్ కేసు

## ఇక దీనిని కొనసాగించలేనని సుప్రీంకు వివరణ

## అఫిడవిట్ సమర్పించాలని ఆదేశిస్తూ విచారణ వాయిదా

**న్యూఢిల్లీ,**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా వై క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్దంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు- ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# తెలుగును తెలుగులో రాయలేమా?

మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్వేగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట.మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు–భాష, భాష– ఆలోచనలు, భాష– సృజనాత్మకత, భాష– అభివృద్ధి%ౌ% ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షలో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది.

'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు.కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగుమాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు.'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ్%ౌ%' అని మాట్లాడితే బాధపడాలి కానీ–చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ.తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తలేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి.'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం.సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలు గు భాషను ఇంగ్లీషు లిపిలో రాయడం ఆచారం, పద్ధతి, ఫ్యాషన్‌గా అలవాటు చేశారు. మొన్నటిదాకా ఈ 'లిపి హత్యా' నేరాలు సినిమావారే చేసేవారు. ఇప్పుడు వారికి వాణిజ్య ప్రకటన లూ తోడయ్యాయి. 'మా తాజా కూరలే కొనండి' అన్న పిలుపును.. %మీఖ్ఘుయిఖ ఎబతీఖశ్రీవ ఎశీఖఅఒఱ% అని ఇం గ్లిష్ లిపిలోనే అఘోరించాలి. పొరపాటున తెలుగు లిపి లో రాస్తే%ౌ% పాత రాతియుగపు గుహల్లో చెకుముకి రాళ్ల ను రాజేసి వంట చేసుకునే ఆదిమ మానవులు అనుకుంటారన్న పరమ నాగరిక ఆలోచన అయినా ఉండి ఉం డాలి! లేదా వెంటనే పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని జైల్లో పెడుతారన్న భయమైనా ఉండి ఉండాలి.మాయాబజార్లో పింగళి మాట%ౌ% 'పెళ్లి చేయమంటే కష్టం కానీబీ చెడగొట్టమంటే చిటికెలో పని' అన్నట్టు భాషను ఉద్ధరించాలంటే కష్టం కానీ, నాశనం చేయాలంటే చిటికెలో పని. రండి బాబు రండి! రండి తల్లీ రండి! తలా ఓ చెయ్ వేసి తెలుగు లిపిని నామరూపాల్లేకుండా చేద్దాం. తిలా పాపం తలా కడివెడు పంచుకుందాం.వారం, పది రోజుల వ్యవధిలో కొన్ని కోట్లమందిని ప్రభావితం చేయగల సినిమా అతి పెద్ద మాధ్యమం. మాస్ మీడియా. అలాంటి సినిమాల్లో ఏటికి ఎదురీదుతూ%ౌ% పట్టుమని నలుగురైనా తెలుగు భాషను, వ్యక్తీకరణను, సంస్కృతిని, మొత్తంగా తెలుగుతనాన్ని పట్టుకొని వేలాడుతున్నందుకు వారికి ప్రత్యేకంగా నమస్కరించాలి.ఏనాడో భాషా శాస్త్రవేత్తలు లెక్కకట్టినట్టుగా%ౌ% తెలుగు సినిమాల్లో ముప్పాతిక శాతం ఇంగ్లిషును విధిగా వాడాలి. అర్థం లేని ఆరు పాటల్లో అర్థమున్న రెండుపాటలైనా పూర్తిగా ఇంగ్లిషు భాషలోనే పెట్టాలి. దీనికి హాలీవుడ్‌కు వెళ్లాల్సిన పనే లేదు. మన వాళ్లెవరైనా, అందమైన తెలుగు రాయమంటే వణికిపోతారు కానీ, ఇంగ్లిషులో రాయమన్నా, పాడమన్నా అది మనకు వెన్నతో పెట్టిన మిథ్య. ఎలాగూ డిజిటల్ మీడియా అవసరాలు బాగా పెరిగాయి కాబట్టి పాటలకే కాకుండా మాటలకూ ఇంగ్లిష్ లిపిలో అక్షరాలు సినిమా మొత్తం వేయాలి. అసలు తెలుగు సినిమా మొత్తానికి ఇంగ్లిషు లిపిలో అక్షరాల్లేకపోతే సెన్సార్ వారు అనుమతించకూడదు. తెలుగు భాషను ఇంగ్లీషు లిపిలోకి దించుతున్న పుణ్య పురుషులకు ఉత్తమ %తీఖఅంశ్రీఱవతీఖఱశీఅ%/ లిప్యంతరీకరణ అవార్డులను ఇబ్బడి ముబ్బడిగా ఇవ్వాలి!మన పొరుగున కర్ణాటక సముద్రతీరం మంగళూరు– ఉడిపి ప్రాంతాల్లో తుళు మాట్లాడతారు. తుళు ప్రత్యేక భాషే అయినా, కోటి మందికి పైగా తరతరాలుగా మాట్లాడుతున్నా ఇప్పుడు లిపి లేదు. కన్నడ లిపిలోనే తుళు భాషను రాయాలి. నిజానికి ఆరు వందల ఏండ్ల కిందటి దాకా తుళుకు ప్రత్యేక లిపి ఉండేది. అనేక కారణాల వల్ల ఆ లిపి అంతరించిపోయింది. కృష్ణదేవరాయల మాతృభాష తుళు.తుళు తన సొంత లిపిని మరిచిపోయి, కన్నడ లిపిలోకి కుచించుకుపోయినట్టు%ౌ% మన తెలుగు లిపి కూడా ఇంగ్లిషులోకి కుచించుకుపోయి సొంత లిపిని పూర్తిగా మరిచిపోయే రోజులు ఎంతో దూరంలో లేవు. ఒక లిపి ఏర్పడటానికి వేల ఏండ్ల సమయం పడుతుంది. మొనదేలిన రాయి ప్రవాహంలో ఒరుసుకుని, ఒరుసుకుని నున్నగా, గుండ్రంగా తయారైనట్టు తెలుగు లిపి కూడా గుండ్రంగా, అందంగా ఏర్పడింది. నవ్వుతున్నట్టు 'అ' అక్షరం ఎంత అందంగా ఉంటుంది? పురివిప్పిన నెమలిలా 'ఖ' ఉంటుంది. కీర్తికి పెట్టిన కిరీటంలా 'గ' ఉంటుంది.బుగ్గన సొట్టలా 'ఠ' ఉంటుంది. రాయంచలా 'హ' ఉంటుంది. తెలుగు వర్ణమాల అచ్చులు, హల్లుల అందం, అవి ఏర్పడిన పద్ధతి మనకు పట్టని పెద్ద గ్రంథం. భాషకు శాశ్వతత్వం ఇచ్చేది, తరతరాలకు భాషను అందజేసేది లిపి. మాట్లాడే మొత్తం భాషకు ఒక్కోసారి లిపి చాలకపోవచ్చు. తెలుగులో దాదాపుగా మాట్లాడే భాషకు తగిన, బాగా దగ్గరైన వర్ణమాల ఉంది. అంత నిర్దుష్టమైన, నిర్దిష్టమైన లిపి తెలుగుకు ఉన్నది. ముత్యాల్లాంటి, రత్నాల్లాంటి తెలుగు అక్షరాలు మనకెందుకో వికారంగా కనిపిస్తాయి. అసహ్యించుకోవాల్సినవిగా అనిపిస్తున్నాయి. వాడకూడనివిగా అనిపిస్తాయి.తెలుగు భాష అవసరాలకే అయినా తెలుగు లిపిలో రాయడం తక్కువతనంగా అనిపిస్తుంది. తెలుగుకు తెలుగు లిపే అంటరానిదిగా అవుతున్నది. తెలుగును ఇప్పుడు ఇంగ్లిషులో రాయడం ఫ్యాషన్, మర్యాద, ట్రెండ్%ౌ% అన్నింటికీ మించి తెలుగు భాషను తెలుగు లిపిలో నే రాసే మైనారిటీ జాతి మీద భవిష్యత్తు లో దాడులు జరుగకుండా గట్టి భద్రత కల్పించాలి!




# మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి

## లేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం

## విడాలకుపై తొలిసారి స్పందించిన చాహల్


టీమ్‌ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు ధన శ్రీ వర్మతో విడాకుల విషయంపై మాట్లాడాడు. రీసెంట్?గా ఓ పాడ్?కాస్ట్?లో పాల్గొన్న చాహల్ తన విడాకులకు గల కారణాలు వెల్లడించాడు. ఈ నిర్ణయం ఒక్కరోజులో తీసుకుంది కాదని, చాలా ఆలోచించిన తర్వాతే తాను ధన శ్రీతో విడిపోయినట్లు చెప్పుకొచ్చాడు."వివాహ బంధానికి స్వస్తి చెప్పి, విడాకులు తీసుకోవాలన్న ఆలోచన మా ఇద్దరికీ ఉండేది. అయితే ఈ విషయం ఆఖరి వరకూ గోప్యంగానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. మా పర్సనల్ లైఫ్ గురించి బయట పెట్టకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. అంతేకాదు మా ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చాలాకాలం బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగానే కనిపించాం""మేమిద్దరం మా పర్సనల్ కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. అందుకే రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వలేకపోయాం. మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి. ఇద్దరి ఆశయాలు, ఆలోచనలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో లేనప్పుడు రిలేషన్‌షిప్‌పై ఎఫెక్ట్ పడుతుంది. రిలేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం. ఒకరు కొపంగా ఉన్నప్పుడు, ఇంకొకరు సైలెంట్?గా వాళ్లు చెప్పింది వినాలి. ఒక్కోసారి ఇద్దరి వ్యక్తుల వ్యక్తిత్వాలు మ్యాచ్ అవ్వవు" 'కెరీర్‌లోపై సీరియస్?గా ఉన్నప్పుడు భాగస్వామికి సమయం ఇవ్వడం కష్టం అవుతుంది. ఆ పరిస్థితులను మరొకరు అర్థం చేసుకోవాలి. నేను టీమ్‌ఇండియాకు ఆడుతున్నా, ఆమె తన ప్రొఫెషన్?లో ఉంది. ఇలా 1–2 సంవత్సరాలు కొనసాగింది. ప్రతీ ఒక్కరికీ తమ కెరీర్?లో పర్సనల్ గోల్స్ ఉంటాయి. ఓ భాగస్వామిగా ఇద్దరూ పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. నువ్వు ఏదో సాధించాలని 18–20 ఏళ్లుగా కష్టపడుతుంటే, ఆ కలను రిలేషన్?షిప్? కోసం వదులుకోకూడదు" అని చాహల్ పేర్కొన్నాడు.అలాగే ధన శ్రీతో



విడిపోయిన తర్వాత తనను మోసగాడు అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని చాహల్ గుర్తుచేసుకున్నాడు. ఆ సయమంలో కొన్నిసార్లు తనకు సూసైడ్ ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపాడు. "డివోర్స్? తర్వాత చాలామంది నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నేనెప్పుడూ ఎవరిని కూడా మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని నేను. నాలాంటి వ్యక్తిని మీరు



చూడరు. నా విషయంలో కొంతమందికి ఏం జరిగిందో మాత్రం నాకు తెలియదు. కానీ నన్ను తప్పుబట్టారు""చాలామంది విమర్శించారు కూడా. మోసగాడు అంటూ కామెంట్లు కూడా చేశారు. నాకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితోనే కలిసి పెరిగాను. మహిళలను ఎలా గౌరవించాలనేది, నా తల్లిదండ్రులు నేర్పారు. నాకు సంస్కారం ఉంది. కానీ, నా పేరును ఇతరులతో లింక్ చేసి, వాళ్ల వ్యూస్ కోసం చాలా కథనాలు రాశారు. అలాంటి సమయంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యా. రోజులో 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. దేనిపైనా ఏకాగ్రత పెట్టలేకపోయాను. దీంతో నా ఫ్రెండ్స్?తో కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలు కూడా షేర్ చేసుకున్నా" అని చాహల్ చెప్పుకొచ్చాడు.




# 2025 ఆసియా కప్ లో బుమ్రా ఆడటం కష్టమే

భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేడు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్ కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు.వర్క్‌లోడ్ కింద జస్ప్రీత్



బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం.



టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు.ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## సత్తాచాటిన భారత బౌలర్లు

### ఇంగ్లాండ్ 247 ఆలౌట్

ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ ను నిలువరించిన భారత్.. తమ రెండో ఇన్నింగ్స్ ను మెరుగ్గా ప్రారంభించింది. శుక్రవారం రెండోరోజు ఆటముగిసేసరికి రెండో ఇన్నింగ్స్ లో భారత్ 18 ఓవర్లలో రెండు వికెట్లకు 75 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్ ఫిఫ్టీ (49 బంతుల్లో 51 బ్యాటింగ్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ టచ్ లో కనిపించాడు. క్రీజులో అతనితోపాటు నైట్ వాచ్ మన్ ఆకాశ్ దీప్ (4 బ్యాటింగ్) ఉన్నాడు. ఓవరాల్ గా ఇండియా ఆధిక్యం 52 పరుగులకు చేరుకుంది. ఓపెనర్ కేటఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) విఫలమయ్యారు. జోష్ టంగ్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. శనివారం మొత్తం బ్యాటింగ్ చేసి, వీలైనంత ఎక్కువగా టార్గెట్ ను ఇంగ్లాండ్ కు విధించాలని టీమిండియా భావిస్తోంది. అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, ఇండియా 224 పరుగులు చేసింది. ఐదు టెస్టుల అండర్సన్- టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. పేసర్లకు స్వర్గధామమైన ఈ వికెట్ పై బౌలర్లు శుక్రవారం పండుగ



చేసుకున్నారు. రెండో రోజు ఏకంగా 16 వికెట్లు నేలకూలడం విశేషం. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 204/6 తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇండియా.. మరో 20 జోడించి మిగతా నాలుగు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ తన అర్ధ సెంచరీకి మరో ఐదు పరుగులు జోడించి ఔటవగా, గస్ అట్కిన్సన్ భారత లోయర్ ఆర్డర్ ను కకావికలం చేశాడు. వాషింగ్టన్ సుందర్ (26)లతోపాటు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి, ఫైఫర్ పూర్తి చేసుకున్నాడు. దీంతో భారత ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. మిగతా బౌలర్లలో జోష్ టంగ్ కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అదిరే ఆరంభం దక్కింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (64), బెన్ డకెట్ (43) జట్టుకు శుభారంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు వేగవంతంగా ఆడి 77 బంతుల్లోనే 92 పరుగులు జోడించారు. అయితే డకెట్ వికెట్ తీసిన ఆకాశ్ దీప్ బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రసిధ్ నాలుగు, సిరాజ్ మూడు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్ బ్యాటింగ్





లైనప్ ను దెబ్బ తీశారు. మిడిలార్డర్ బ్యాటర్ హేరీ బ్రూక్ అద్భుతమైన ఫిఫ్టీ (53)తో చెలరేగడంతో ఇంగ్లాండ్ కు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ మ్యాచ్ లో కేవలం ముగ్గురు పేసర్లు మాత్రమే బరిలోకి దిగగా, వారే ఇంగ్లాండ్ ఆలౌట్ చేయడం విశేషం. ఇక ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ గాయం కారణంగా ఈ టెస్టులో అందుబాటులో ఉండటం లేదు.



దీంతో ముగ్గురు పేసర్లతోనే ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ చేయించనుంది. ఇక వీలైనంత ఎక్కువ పరుగులు చేసి, ఇంగ్లాండ్ కు కాస్త కష్ట సాధ్యమైన టార్గెట్ నిర్దేశించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అలాగే ఈ మైదానంలో అత్యధిక ఛేదన 263 కావడం విశేషం. ఇంగ్లాండ్ కు అంతకంటే ఎక్కువ టార్గెట్ విధించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ నుంచి టీమ్ఇండియా కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్.. ఆటగాడిగానూ తన ఆటతో రికార్డులు బద్దలు కొడుతున్నాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో పరుగుల జాబితాలో భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని అధిగమించాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ప్రదర్శన




అసాధారణమైనది. ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేయగా.. యావరేజ్ 90గా ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఒకే మ్యాచ్‌లో అతని రికార్డు బద్దలు కొట్టిన 430 పరుగులు చేసి..




అలన్ బోర్డర్‌తో పాటు రెండు ఇన్నింగ్స్‌లలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండవ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారతదేశం తరపున కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ 2016 రికార్డును కూడా గిల్ బద్దలు కొట్టాడు. ఒకే సిరీస్‌లో అతను నాలుగు సెంచరీలు సాధించి, సునీల్ గవాస్కర్, డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు. ఈ సిరీస్‌లో గిల్ ఫామ్ భారతదేశానికి చాలా కీలకంగా ఉంది. స్టార్ బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్‌తో కలిసి, విదేశాల్లో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ పార్ట్‌నర్స్‌గా నిలిచారు. గత 50 ఏళ్లలో ఏ టీమ్ఇండియా బ్యాటింగ్ పార్ట్‌నర్స్ కూడా ఈ ఘనత సాధించలేదు. బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో బౌలర్లు ఇబ్బంది పడుతున్నప్పటికీ గిల్ నిలకడ భారతదేశాన్ని ఆటలో నిలిపాడు. ఇప్పుడు తాజాగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పరుగుల జాబితాలో విరాట్ కోహ్లీని అధిగమించాడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్.

## రూట్ నుంచి అంతటి తీవ్ర ప్రతిస్పందనను ఊహించలేదు

### జో రూట్ తో వాగ్వాదం పై ప్రసిద్ధ్ కృష్ణ క్లారిటీ

ఓవల్ టెస్టులో భారత యువ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ మధ్య జరిగిన మాటల యుద్ధం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రసిద్ధ్ కృష్ణ రూట్‌ను కవ్విస్తూ మాట్లాడటం, అందుకు రూట్ తీవ్రంగా స్పందించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ఘటన ఒక వ్యూహంలో భాగమేనని, కానీ రూట్ అంతలా స్పందిస్తాడని తాను ఊహించలేదని ప్రసిద్ధ్ కృష్ణ తెలిపాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటింగ్ సమయంలో ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ వేస్తున్నప్పుడు జో రూట్ క్రీజులోకి వచ్చాడు. రూట్ ఇంకా పరుగులేమీ చేయకముందే, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఉద్దేశించి కొన్ని మాటలు అన్నాడు. స్టంప్ మైక్‌లో ఆ మాటలు సరిగా వినబడలేదు కానీ, తాను రూట్‌తో మీరు మాంచి ఫామ్‌లో ఉన్నారు అని చెప్పానని ప్రసిద్ధ్ కృష్ణ వివరించాడు. ఈ మాటలకు రూట్ కోపంతో బదులివ్వడం చూసి ప్రసిద్ధ్ కృష్ణ ఆశ్చర్యపోయాడు. ఈ ఘటన




తర్వాత అంపైర్ కుమార్ ధర్మసేన జోక్యం చేసుకుని ప్రసిద్ధ్ కృష్ణతో మాట్లాడారు. అప్పుడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ కూడా అంపైర్‌తో వాదించారు. ఇంగ్లాండ్ అసిస్టెంట్ కోచ్ మార్కస్ ట్రెస్కోతిక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ రూట్‌ను కవ్విస్తే, అతడు ఇలాగే బదులిస్తాడని వ్యాఖ్యానించాడు. రూట్‌ను కవ్వించడం అనేది తమ వ్యూహంలో భాగమేనని ప్రసిద్ధ్ కృష్ణ చెప్పాడు. బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టి వారి దృష్టిని మరల్చడానికి ఇలా చేయడం తనకు అలవాటేనని తెలిపాడు. అయితే, రూట్ లాంటి గొప్ప ఆటగాడు ఇంతలా స్పందిస్తాడని



ఊహించలేదని చెప్పాడు. ఈ ఘటన కేవలం ఆటలో భాగమని, రూట్‌తో తనకు మంచి స్నేహం ఉందని కూడా ప్రసిద్ధ్ కృష్ణ స్పష్టం చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ కవ్వించిన తర్వాత, రూట్ ఒక బౌండరీ కొట్టి గట్టిగా బదులిచ్చాడు. కానీ, ఆ తర్వాత రూట్ ఎక్కువసేపు క్రీజ్‌లో నిలబడలేకపోయాడు. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో 29 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు, ముఖ్యంగా ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**అక్షర కలం / భద్రాద్రి కొత్తగూడెం :**

జిల్లా పరిధిలోని కరకగూడెం కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది మరియు మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలి. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు కలెక్టర్ స్పష్టం చేశారు. పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. మరియు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తహశీల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్ర బోస్ పుట్టినరోజు....

**అక్షర కలం ప్రతినిధి:**

సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్ర బోస్ గారి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ విద్యానగర్ లోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు వలస సుభాష్ చంద్ర బోస్ కు పుట్టినరోజు వేడుకలు ఘనంగా సన్మానం చేసి కేక్ తినిపించడం జరిగింది ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సంఘ సేవ చేస్తున్న సోదరుడు సుభాష్ చంద్రబోస్ ను గారిని అభినందించారు పేద బడుగు బలహీన వర్గాల కోసం బీసీ హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తాడని అని పేర్కొన్నారు సంఘ సేవలో జాతీయ రాష్ట్ర జిల్లా అవార్డులు ఎన్నో పొందడం సుభాష్ చంద్రబోస్ కు సృజనాత్మ శక్తి ఎంతగా ఉందని బీసీ బిడ్డగా గర్వకారణం అని పేర్కొన్నారు రానున్న రోజుల్లో సమాజ హితం కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు సమాజంలో గుర్తింపు వ్యక్తిగా తయారైన అవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు సమాజం నాకేదించింది కాకుండా సమాజానికి నేనేం చేస్తున్న తప్పించే వ్యక్తి సుభాష్ చంద్రబోస్ వలస అని ఆయన అన్నారు ఎందరో మహనీయుల స్ఫూర్తి పొందుతూ ముందుకు సాగుతున్నాడని ఆయన అన్నారు సమాజ సేవలో తృప్తి పొందుతున్న వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు ఈ పుట్టినరోజు వేడుకల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం సత్యనారాయణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకటేష్ నందగోపాల్ సుధాకర్ సంకల్ప సంస్థ సభ్యులు బైరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలి.

## బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి( అక్షర కలం ) ఆగస్టు 4 :**

బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని, బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ - %శ×% ముగింపు సమావేశం జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనది అని, అతి సున్నితమైన బాల్యానికి, వారి హక్కుల పరిరక్షణకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ - %శ×% భాగంగా సోషల్ డ్రైవ్ లో పాల్గొని 63 మంది చిన్నారులను రక్షించిన సిబ్బందిని అభినందించారు. వారందరినీ ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ వారి స్థితిగతుల ఆధారంగా వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవని, జిల్లాను బాలకార్మిక రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ వంతు పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న చిన్నారుల్లో ఒత్తిడిని నివారించేందుకు ప్రత్యేకంగా చేపట్టిన “బాల్యం పై భరోసా” కార్యక్రమం సాగుతున్న తీరుతెన్నులను సంబంధిత టీం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలను సునిశితంగా పరిశీలించి అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, ఒత్తిడిలో ఉన్న చిన్నారులను గుర్తించి జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాల్లో ఉన్న వివిధ సమస్యలను కేటగిరీల వారీగా విభజించి నివేదికను రూపొందించి సమర్పించాలని సూచించారు. ముందుగా ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారి తుల రవిస్వాగతోపన్యాసం చేస్తూ ఆపరేషన్ ముస్కాన్ - %శ×% లో భాగంగా పోలీస్, కార్మికశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగము %డ% చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది జులై 1%ర% తారీఖు నుండి జులై 31%ర% వరకు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారని అన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కేటగిరీలకు చెందిన 63 మంది చిన్నారులను సంరక్షించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ గా వ్యవహరించిన డి.ఎస్.పి కిషోర్ మాట్లాడుతూ, జిల్లాలో ములుగు %డ% ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలు ఎంతో సమన్వయంతో నిర్వహించారని అన్నారు. ఫీల్డ్ లో రెస్క్యూ చేసిన పిల్లలను పనిలో పెట్టుకున్నవారిపై చట్టపరంగా కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి %జీ%. ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మికులు, ఒప్పంద బాల కార్మికులు, బడి బయటి బాలలు, బాల్య వివాహాలు, ( పి ఓ సి ఎస్ ఓ ) వంటి వివిధ కేటగిరీలకు చెందిన 63 మ%శీ%ది బాల బాలికలను రక్షించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా బాల కార్మికులు గా గుర్తించిన 22 మంది పిల్లలకు సంబంధించి 15 మంది ఓనర్లపై సహాయ కార్మిక అధికారి సమన్వయం తో కేసులు పెట్టి 15 ఎఫ్ ఐ ఆర్ లు, కార్మిక శాఖ పరిధిలో 7 ఐ ఆర్ లు చేయడం జరిగిందని వివరించారు. ఈ 63 మంది చిన్నారుల విషయంలో బాలల న్యాయ చట్టం ను అనుసరించి తదుపరి ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ములుగు సహాయ కార్మిక అధికారి వినోద, ఏటూరునాగారం పోలీసు సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసు సిబ్బంది ఎస్ఐ ఇమ్మాన్యుయేల్ %డ% టీం, జిల్లా బాలల పరిరక్షణ విభాగము పి ఓ లు కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ నరేష్, సఖి ( ఓ ఎస్ సి) సి ఎ లావణ్య, డి హెచ్ ఈ డబ్ల్యూ డి ఎం సి రమాదేవి ఆయా విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి( అక్షర కలం) ఆగస్టు 4 :**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, , కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం) ఆగస్టు 4 :**

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గురించి జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆగస్టు 11 న జరిగే జాతీయ నులి పురుగుల నివారణదినోత్సవ కార్యక్రమంలో ప్రతి పిల్లవాడికి అల్బెండాజోల్ మాత్రలను మింగించి పిల్లలలో నీ రక్తహీనతను నిర్మూలించవచ్చునని, బహిర్గత మలవిసర్జన మూలంగా నేలలో హెల్మెంతటిక్ పరేసైట్ వల్ల నేల కాలుష్యము ఏర్పడుతుందని, పిల్లలు మట్టిలో ఆడినప్పుడు చేతులు శుభ్రంగా చేసుకోకపోవడం వలన, మల- విసర్జనప్పుడు పాదరక్షకులు ధరించకపోవడం వలన నులిపురుగులు పిల్లల జీర్ణ వ్యవస్థలోని చిన్న ప్రేగులో చేరి, భుజించిన ఆహారంలోని పోషక పదార్థాలన్నీ , ఈ నులిపురుగులే తినడం వలన పిల్లలలో రక్తహీనత ఏర్పడుతుందని వివరించారు. అందుకే బహిర్గత మలవిసర్జన వల్ల కలిగే నష్టాలపై గ్రామాలలో విస్తృతమైన అవగాహన ప్రజలకు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ ,ఐసిడిఎస్, పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ మొదలగు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతీయ నుదుపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్లను ఏర్పాటు చేసుకొని మండలాల వారిగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై గ్రామాలలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ప్రతి గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పై, టామ్ -టామ్ చేయించాలని పంచాయతీరాజ్ శాఖ ను కోరారు. ఈ సందర్భంగా.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, ఆగస్టు 11న నులిపురుగుల జాతీయ నులిపురుగుల నీవారణ దినోత్సవం మరియు ఆగస్టు 18న మాపపుబి రౌండ్ గా నిర్వహిస్తున్నామని, ఆల్బెండజోల్ మాత్రలను కార్యక్రమంలో 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మింగించడం జరుగుతుందని, ఈ నులిపురుగుల వల్ల పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు విరోచనాలు తో పాటు ,పిల్లలలో శరీర మరియు మానసిక పెరుగుదల లోపిస్తుందని, 1బి2 సంవత్సరం గలిగిన పిల్లలకు 1/2 మాత్రను చూర్ణం చేసి పాలలో గాని నీటిలో గాని కలిపి మింగించాలనీ,2బి3 సంవత్సరాలుగా పిల్లలకు ఒక మాత్రను చూర్ణం చేసి పాలలో గాని నీటిలో గాని కలిపి తాగించాలనీ,3బి19 సంవత్సరాలు గలిగిన పిల్లలకు ఒక మాత్రను మధ్యాహ్నాము అన్నం తిన్న తర్వాత నమిలి మింగించాలని, మాత్రలను మింగించే ముందు పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు శుభ్రం చేసుకునే దశలపై, అన్నం తినే ముందు మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపరుచుకునే విషయాలపై అవగాహన కల్పించాలని, సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్రభుత్వ స్కూల్లో 452, కళాశాలలు 19 ప్రైవేట్ స్కూల్స్ 37, అంగన్వాడి బడులు 639 ఉన్నాయని మొత్తం 72, 310 విద్యార్థులకు ఈ కార్యక్రమం కింద ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో 482 ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్ 606, ఆరోగ్యశాఖ లో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు సూపర్వైజర్స్ ఆర్ బి ఎస్ కే డాక్టర్స్ మరియు సిబ్బంది మొత్తం 275 మంది ఈ కార్యక్రమంలో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు ఆర్డిఓ వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, డెమో సంపత్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 65 ఫిర్యాదులు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి( అక్షర కలం ) ఆగస్టు 4 :**


ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 07, పెన్షన్ 09, ఇతర శాఖలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**




ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.




# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోమ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్  భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.






# నా రాముడు ఎప్పటికీ రామ్‌చరణే

### మహావతార్ నరసింహ డైరెక్టర్ అశ్విని కుమార్

హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై మహావతార్ సినెమాటిక్ యూనివర్స్నుంచి వచ్చిన తొలి మైథలాజికల్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగిస్తోంది. విడుదలైనప్పటి నుంచే అద్భుత రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం రెండో వీకెండ్‌లో మరింత కలెక్షన్స్ రాబడుతుంది. అడ్వాన్స్ బుకింగ్స్ పెద్ద ఎత్తున నమోదవుతుండటంతో, సినిమా హాళ్ల వద్ద సందడి నెలకొంది. ఈ విజయం నేపథ్యంలో దర్శకుడు అశ్విన్ కుమార్ కూడా చిత్రానికి మరింత బజ్ తీసుకొచ్చే భాగంగా పోస్ట్–రిలీజ్ ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇకపోతే, తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ అశ్విన్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఈ ఫ్రాంచైజీలో లైవ్ యాక్షన్ ఫిల్మ్ తీసే అవకాశం వస్తే.. అందులో శ్రీరాముడిగా ఎవరిని తీసుకుంటారనే ప్రశ్నకు ఆయన నేరుగా రామ్‌చరణ్ పేరును చెప్పుకొచ్చాడు. నిజానికి సోషల్ మీడియాలో ఇప్పటికే రామ్‌చరణ్‌కి శ్రీరాముడి పాత్రకు భారీ డిమాండ్ ఉంది. డైరెక్టర్ అశ్విన్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు వాటికి మరింత అతన్ని ఇచ్చాయి. అయితే, దీనికి కారణం లేకపోలేదు.. ముఖ్యంగా ట్రిపుల్ ఆర్  చిత్రంలో అల్లూరి సీతారామరాజుగా రామ్‌చరణ్ చేసిన క్లైమాక్స్ విజువల్స్ చూసిన తర్వాత, అభిమానులు చరణ్ అచ్చం శ్రీరాముడిలా కనిపించారని అనేకమంది అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలోని ప్రేక్షకులలో కూడా ఈ పాత్రకు రామ్‌చరణ్‌ను మరింత దగ్గరగా అనిపించారని భావిస్తున్నారు. ఇప్పటికే మహావతార్ సినెమాటిక్ ప్రాజెక్ట్స్ కూడా రానున్నాయన్న అంచనాలు ఉన్నాయి.





# చెప్పు తెగుద్ది..అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్

టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు– చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు– చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది.



# దూసుకుపోతున్న సైయారా మూవీ

అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్–టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు– వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు–), 'దంగల్' (రూ.115.96 కోట్లు–), జవాన్  (రూ.125.46 కోట్లు–) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.



# రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది

### కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు–, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు.



# సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రస్తుతం ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల మధ్య మాటల యుద్ధం, వాదనలు సర్వసాధారణంగా మారాయి. రెండో రోజు ఆటలో కూడా అదే పరిస్థితి కనిపించింది. సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆ తర్వాత మ్యాచ్ లో మరింత ఉద్రిక్తతను పెంచింది.రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు, డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది.




ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట చివరి సెషన్‌లో, భారత రెండో ఇన్నింగ్స్ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18వ ఓవర్‌లో, గస్ అట్కిన్సన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్‌ను ఎల్బీడబ్ల్యూగా అంపైర్ అవుట్ ఇచ్చాడు.సుదర్శన్ డీఆర్‌ఎస్ తీసుకున్నప్పటికీ, మూడో అంపైర్ కూడా అవుట్ అని నిర్ధారించాడు. దీంతో సాయి సుదర్శన్ నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తున్నాడు. అదే



సమయంలో, ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ సాయి సుదర్శన్‌ను ఉద్దేశించి ఏదో అన్నాడు. ఆ మాటలు విని సుదర్శన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, డకెట్‌కు గట్టిగా బదులిచ్చాడు. ఆ తర్వాతే అతను పెవిలియన్‌కు వెళ్లాడు. వారి మధ్య సంభాషణ ఏమిటనేది స్పష్టంగా తెలియకపోయినా, ఈ సంఘటన మ్యాచ్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. రెండో రోజు ఆటలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య చాలా వాదనలు జరిగాయి.ఓవల్ టెస్ట్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. టెస్ట్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన భారతీయ బౌలర్లలో సిరాజ్ 19వవాడు. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి, భారత జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడి, 49 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. అతనితో పాటు నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్‌దీప్ సింగ్ క్రీజులో ఉన్నాడు. మూడో రోజు ఆటలో జట్టును ముందుకు నడిపించే భారీ బాధ్యత ఇప్పుడు యశస్వి జైస్వాల్‌పై ఉంది.

# సచిన్ రికార్డును బద్దలు కొట్టిన జో రూట్

ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు.ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు.ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 51 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు, అతనికి నైట్‌వాచ్‌మ్యాన్ ఆకాశ్‌దీప్ సింగ్ తోడుగా ఉన్నాడు. అంతకుముందు, ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది.ఓవల్ పిచ్ బ్యాట్స్‌మెన్‌లకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు, కాబట్టి జో రూట్‌కు రికీ పాంటింగ్ రికార్డును బద్దలు కొట్టడానికి ఇది ఒక మంచి అవకాశం. అతను గనుక రెండో ఇన్నింగ్స్‌లో కూడా రాణిస్తే, టెస్ట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు అతని పేరు మీద నమోదు అవుతుంది.



# కేఎల్ రాహుల్ అంపైర్ మధ్య మాటల యుద్ధం

ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఆఖరి టెస్ట్ మ్యాచ్‌లో మైదానంపై వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అసలు మూడో టెస్టు మ్యాచ్ నుంచి ఇరు జట్ల మధ్య ఎప్పుడూ ఏదో ఒక చిన్నపాటి వాగ్వాదం జరుగుతూనే ఉంటుంది. అదే విధంగా ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో, ఒక చిన్న ఘటన ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పెద్ద వాదనకు దారితీసింది. భారత వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్, అంపైర్ కుమార్ ధర్మసేన మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ సమయంలో 22వ ఓవర్లో భారత యువ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ, బ్యాట్స్‌మెన్ జో రూట్‌కి బౌన్సర్ వేశాడు. ఆ బంతి తర్వాత, ఇద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రూట్, ప్రసిద్ధ్ బౌలింగ్ లో ఫోర్ కొట్టి ఏదో కామెంట్ చేశాడు. దీనికి ప్రసిద్ధ్ కూడా మళ్లీ బదులిచ్చాడు. ఈ వివాదం పెరుగుతున్నదని గ్రహించిన అంపైర్ కుమార్ ధర్మసేన జోక్యం చేసుకుని, ప్రసిద్ధ్ కృష్ణను హెచ్చరించారు. ఈ సంఘటన తర్వాత, ప్రసిద్ధ్ తో పాటు రూట్‌ని హెచ్చరించనందుకు కేఎల్ రాహుల్ అంపైర్ ధర్మసేనపై ఆగ్రహం



వ్యక్తం చేశాడు. రాహుల్, అంపైర్‌ను "మేము ఏం కావాలనుకుంటున్నారు? ఏమి మాట్లాడకుండా సైలెంట్‌గా ఆడాలా?" అని ప్రశ్నించాడు. దీనికి అంపైర్, "మీరు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, బౌలర్ వచ్చి మిమ్మల్ని ఏదైనా అంటే, అది మీకు నచ్చుతుందా? అందుకే ఇలా



చేయొద్దు." అని రాహుల్‌కి చెప్పాడు. దీనికి రాహుల్, "అంటే మేము కేవలం బ్యాటింగ్, బౌలింగ్ చేసి ఇంటికి వెళ్లాలా?" అని తిరిగి ప్రశ్నించాడు. దీంతో అంపైర్ ధర్మసేన తీవ్రమైన స్వరంతో, "మ్యాచ్ అయిపోయిన తర్వాత దీని గురించి మాట్లాడుకుందాం. నాతో ఈ విధంగా మాట్లాడకూడదు" అని అన్నారు.ఈ ఘటన తరువాత కేఎల్ రాహుల్, ప్రసిద్ధ్ కృష్ణలపై ఐసీసీ చర్యలు తీసుకుంటుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఐసీసీ నియమాల ప్రకారం, అంపైర్‌తో వాదించడం అనేది లెవెల్-1 లేదా లెవెల్-2 నేరంగా పరిగణించవచ్చు. దీనికి ఆటగాళ్లకు జరిమానా, డిమెరిట్ పాయింట్లు, భవిష్యత్తు మ్యాచ్‌లలో నిషేధం విధించే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు అంపైర్ లేదా మ్యాచ్ రిఫరీ నుండి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.

# ఆకాష్ దీప్‌పై రికీ పాంటింగ్ ఆగ్రహం వ్యక్తం

టీమిండియా యువ పేసర్ ఆకాష్ దీప్‌పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. మైదానంలో వికెట్ తీసిన తర్వాత ఆకాష్ దీప్ వ్యవహరించిన తీరు సరైంది కాదన్నాడు. ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరగుతున్న ఐదో టెస్ట్‌లో బెన్ డకెట్ ఔటైన తర్వాత ఆకాష్ దీప్ అతిగా ప్రవర్తించాడు. తన బౌలింగ్‌లో ఔటై పెవిలియన్ చేరుతున్న డకెట్ భుజాలపై చేతులు వేసి మరి ఏదో మాట్లాడాడు.సహజంగా బ్యాటర్ ఔటైన తర్వాత చాలా చికాకులో ఉంటాడు. ఇలాంటి సందర్భంలో బౌలర్ మందలించినా బ్యాటర్‌కు కోపం వస్తుంటుంది. అలాంటిది ఆకాష్ దీప్ ఎగతాళి చేస్తూ బెన్ డకెట్‌పై చేతులు వేసి మరి సెండాఫ్ ఇచ్చాడు. ఆకాష్ దీప్ చర్యకు ఏ మాత్రం సహనం కోల్పోని బెన్ డకెట్ మౌనంగానే మైదానం వీడాడు. అయితే ఈ చర్యను మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. భారత మాజీ ఆటగాళ్లతో పాటు ఇతర దేశ ప్లేయర్లు కూడా ఆకాష్ దీప్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ ఘటనపై అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన రికీ పాంటింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. తానే బెన్ డకెట్ స్థానంలో ఉండి ఉంటే ఆకాష్ దీప్ చెంపలు వాయించేవాడినని తెలిపాడు. సంయమనం పాటించిన బెన్ డకెట్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఈ ఘటన చూసినప్పుడు నాకు వారు స్నేహితులై ఉండాలి లేదా ఇద్దరు కలిసి ఆడిన సందర్భమైనా ఉండాలని అనుకున్నాను. లోకల్ పార్క్ గేమ్‌లో తప్పా మరెక్కడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవు. నేనే బెన్ డకెట్ స్థానంలో ఉంటే ఆకాష్ దీప్ చెంపలు వాయించేవాడిని. కానీ బెన్ డకెట్ సంయమనం పాటించడం బాగుంది. సహజంగానే అతని ఆట అంటే నాకు చాలా ఇష్టం. తాజా ఘటనలో మౌనంగా ఉండటంతో అతను నాకు మరింత నచ్చాడు.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటవ్వగా.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసింది. 27 పరుగుల లోటు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 75/2తో నిలిచింది. క్రీజులో యశస్వి జైస్వాల్(51 బ్యాటింగ్)తో పాటు ఆకాష్ దీప్(4) ఉన్నాడు.



# ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనత

## చరిత్ర సృష్టించిన మహమ్మద్ సిరాజ్

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనతను అందుకున్న భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను జస్‌ప్రీత్ బుమ్రా రికార్డ్‌ను అధిగమించాడు. ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో నాలుగు వికెట్లు తీయడం ద్వారా సిరాజ్(4/86) ఈ ఫీట్ సాధించాడు. అంతేకాకుండా వకార్ యూనిస్ తర్వాత ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక నాలుగు వికెట్ల ఘనతను అందుకున్న ఆసియా బౌలర్‌గా కూడా నిలిచాడు.వకార్ యూనిస్ ఇంగ్లండ్ గడ్డపై 6 సార్లు నాలుగు వికెట్ల ఘనతను అందుకున్నాడు. సిరాజ్ ఐదు సార్లు నాలుగు వికెట్లు



పడగొట్టగా.. బుమ్రా నాలుగు సార్లు నాలుగు వికెట్ల ఘనతను సాధించాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల మైలురాయి అందుకున్న సిరాజ్.. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 118 వికెట్లు తీసిన సిరాజ్.. వన్డేల్లో 71, టీ20ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 203 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో




సచిన్ టెండూల్కర్ 201 వికెట్ల రికార్డ్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 46 వికెట్లు తీసిన సచిన్.. వన్డేల్లో 154, టీ20ల్లో ఓ వికెట్ పడగొట్టాడు.ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ కీలక వికెట్లు పడగొట్టాడు. ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్‌లను పెవిలియన్ చేర్చి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు సిరాజ్ 9 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడిన ఏకైక పేస్ బౌలర్ కూడా సిరాజే. ఇంగ్లండ్ తరఫున క్రిస్ వోక్స్ ఐదు టెస్ట్‌లు ఆడగా.. చివరి మ్యాచ్ మధ్యలోనే గాయంతో దూరమయ్యాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటవ్వగా.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసింది. 27 పరుగుల లోటు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 75/2తో నిలిచింది. క్రీజులో యశస్వి జైస్వాల్(51 బ్యాటింగ్)తో పాటు ఆకాష్ దీప్(4) ఉన్నాడు.



# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

## ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో

వెదజల్లటం ు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

# పంటకు పెట్టుబడేది

## జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

## ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

## పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది.ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

## గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..

కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమయాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

## రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

# గిరి వికాసం

గిరిజనులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చెంచులు, ఎస్టీల బీడు భూములను సాగుకు యోగ్యంగా మార్చేందుకు వాటిలో ఉచితంగానే బోర్లు తవ్వించి మోటరుతోపాటు పైపులు, విద్యుత్తు సరఫరాను కల్పించాలనే ఉద్దేశంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఐదు ఎకరాలకుపైగా భూములున్న గిరిజనులను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ఎంపిక చేసింది. అయితే ఈ పథకంలో భాగంగా జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్లు విడుదల చేయగా.. ఇప్పటివరకు రూ.2.51 కోట్లను అధికారులు గిరిజన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేశారు.జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలను గిరి వికాసం పథకం అమలుకోసం ప్రతిపాదనలు పంపగా.. 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు మాత్రమే సర్వే ప్రక్రియ పూర్తైంది. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతుల భూముల్లో బోర్లు వేయించి.. మోటర్లు బిగించి, విద్యుత్తు సరఫరా కల్పించి అధికారులు సాగుకు యోగ్యంగా మార్చారు. కాగా జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌ల్లోని గిరిజనుల భూములను సాగులోకి తెచ్చేందుకు వారు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు. ఈ పథకంలో రూపాయి ఖర్చు లేకుండానే బీడు భూములు సాగులోకి వస్తుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన తెగలకు చెందిన ఎస్టీ, చెంచులను ఆర్థికం గా బలోపేతం చేయడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు చర్యలు చేపట్టారు. ఇప్ప టికే గిరిజనుల సంక్షేమానికి ఎన్నో రకాల ప్రభు త్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. వారి భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గత ప్ర భుత్వం గిరిజనుల బీడు భూముల్లో బోర్లు త వ్వించి బోరు మోటరుతోపాటు విద్యుత్తు లైన్ వే సి వాటిని సాగుకు యోగ్యంగా మార్చాలనే ఉద్దే శంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొ చ్చింది.బోరు తవ్వించడంతోపాటు బోరు మోట రు, పైపులు, విద్యుత్తు లైన్ తదితరాలన్నీ గిరిజన రైతులకు ఉచితంగానే కల్పిస్తున్నారు. అయితే ఐదెకరాలకు పైగా భూములున్న గిరిజనులను మాత్రమే సీఎం గిరి వికాసం పథకానికి అర్హులు గా ఎంపిక చేశారు. ఇప్పటికే జిల్లాలోని ఎంపీడీ వోలు సంబంధిత మండలాల్లో ఐదెకరాలకు పైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సం బంధించి 228 బ్లాక్‌లకు చెందిన 1.474 ఎకరా లను గిరివికాస్ పథకానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికా రులు సర్వే నిర్వహించిన అనంతరం 326 మం ది రైతులను ఎంపిక చేశారు. ఐదెకరాలకుపైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సంబంధించి గిరిజన రైతుల భూముల్లో బోర్లు తవ్వించి మిగ తా వసతులను కల్పిస్తున్నారు. అలాగే జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌లోని గిరిజనుల భూములకు నీరందించి సాగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ముమ్మరం చేశారు.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

హైదరాబాద్:

అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది.కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.కూరగాయల అంటుకట్టు పద్ధతి చిన్న రైతులకు గేమ్ ఛేంజర్ అని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రీసెర్చ్, ఇన్నోవేషన్) డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తెలిపారు. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు.వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు.ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు.మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు.



## ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,.%జజుచీూ% అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డే పలు ఫిర్యాదులను పరిశీలించిన: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...



నల్లగొండ :ఆగస్టు 4 ( అక్షర కలం ప్రతినిధి ):

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి గారు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి గారు తెలిపారు.

## స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష

అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా ప్రతి విభాగం తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ప్రశంసాపత్రాల పంపిణీ కోసం నిర్దిష్టమైన సంఖ్యలో మాత్రమే దరఖాస్తులు రావాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాలు నిజంగా పనిచేసే సిబ్బందికి దక్కేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్లో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల నుంచి బ్రీఫ్ నోట్స్ తెప్పించుకొని ముఖ్య అతిథి





సందేశం తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం, పెరేడ్ వంటి కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ అధికారులు చేయాలని అన్నారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ కోసం ప్రతిపాదనలు ఆగస్టు 12 నాటికి అందించాలని అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో స్టాల్స్ విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లను హైలైట్ చేసే విధంగా స్టాల్స్ ఉండాలని అన్నారు. ఆర్డీవో, ఆర్ అండ్ బీ, మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. 25 నుంచి 30 నిమిషాల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా ప్లాన్ చేయాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం తయారు చేసి పంపాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారికి, కుటుంబాలకు తప్పనిసరిగా ఆహ్వాన పత్రాలు పంపాలని అదనపు కలెక్టర్ డి.ఆర్.ఓ. కు తెలిపారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నుంచి రాజకీయ మార్పు పునాది!

కాంగ్రెస్–బీఆర్ఎస్ పాలనలపై ప్రజల విరక్తి

స్థానిక ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టనున్న ఖమ్మం

బూత్ స్థాయిలో ప్రచారమే విజయ రహస్యం.

మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి.



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఇప్పుడు ఖమ్మం జిల్లా కేంద్రబిందువుగా మారింది. గతంలో ఎన్టీఆర్‌కు అండగా నిలిచిన ఈ జిల్లా, ఇప్పుడు ప్రధాని మోదీకి నైతిక మద్దతు తెలుపుతోంది. రాజకీయంగా నిరాశకు గురైన ప్రజలు, ప్రభుత్వ విధానాలపై అసహనం వ్యక్తం చేస్తున్న యువత ఈసారి మార్పు కోసం ముందుకు వస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు."ఈ జిల్లా గతంలో ఎన్టీఆర్‌కు రాజకీయ బలం ఇచ్చింది. అదే ప్రజలు ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీకి శక్తిని ప్రసాదించబోతున్నారు. ఖమ్మం జిల్లాలో రాజకీయ వాతావరణం మారుతోంది. ప్రజలంతా మార్పు వైపు మొగ్గు చూపుతున్నారు. మేము బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించి, అభివృద్ధిని వివరించనున్నాం" అన్నారు. అదిలా ఉండగా "బీఆర్ఎస్ కుటుంబ కలహాలతో అలజడి. కాంగ్రెస్ ప్రభుత్వంలో శూన్యతే మిగిలింది. సమన్వయం లేక ప్రభుత్వం చీలిపోయినట్లయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి ఎంత దుర్భరమో ప్రజలు చూస్తున్నారు" అన్నారు. యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు."ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి బూత్‌లో 'మహా సంపర్క్ అభియాన్' సమావేశాలు నిర్వహించనున్నాం. మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. అదే అభివృద్ధిని రాష్ట్రంలోకి తీసుకురావడానికి బీజేపీని పట్టాలి." అన్నారు.బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక విజయం సాధించడమే మా లక్ష్యం. గతంలో టీడీపీ వర్గాలు ఇప్పుడు బీజేపీలోకి వచ్చి పార్టీకోసం పని చేస్తున్నాయి. రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకు ఉన్నా అభివృద్ధి నిధులు రావడం లేదు. హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు లేవు. ఇది పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం" అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నేతలు దేవకి వాసుదేవరావు, ఐవి రమేష్, నున్న రవికుమార్, పుల్లారావు యాదవ్, దొంగల సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య, జ్వాలా నరసింహారావు, గడీల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



అక్షర కలం / భద్రాద్రి కొత్తగూడెం :

సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి..?

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి, గత ఐదేళ్లలో వాస్తవ రుణాల వివరాలేంటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఆఫ్– బడ్జెట్ రుణాలను సర్దుబాటు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటు వివరాలను కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా.. అన్ని రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి( ఎన్పీసి).. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జీఎస్ డి పి )లో ఒక శాతంగా నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. కోవిడ్ –19 తర్వాత 2020–21 ఆర్థిక సంవత్సరానికి.. రాష్ట్రాల రుణ పరిమితిని రెండు శాతం పెంచినట్లు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్ బీ ఐ) మార్గదర్శకాల మేరకు రుణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జీఎస్ డిపి )లో రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ( ఎన్పీసి).. 2020– 21 ఆర్థిక సంవత్సరంలో.. రాష్ట్రాలవారీగా వివరాలు తెలుపుతూ.. తెలంగాణకు 30, 102 కోట్లు, గత ఐదేళ్లలో అన్ని రాష్ట్రాల వాస్తవ బహిరంగ మార్కెట్ వివరాలు పేర్కొంటూ..2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 56,209 కోట్లు, ఆఫ్ – బడ్జెట్ రుణాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 2,697 కోట్ల కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

## నవతెలంగాణ తాడ్వాయి మండల రిపోర్టర్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి...

ములుగు ప్రతినిధి ( అక్షర కలం) ఆగస్టు 4 :



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన నవ తెలంగాణ మండల రిపోర్టర్ తమ్మల సమ్మయ్య బ్రెయిన్ స్ట్రోక్ తో నిన్న రాత్రి చనిపోయిన అతని మరణ వార్త విని మమ్ముల్ని ఎంతోగాను కలిచి వేసింది అని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్%ం% మాజీ జెడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి గారు ఆవేదన వ్యక్తం చేశారు.. గత కొన్ని సంవత్సరాల నుంచి నవతెలంగాణ దినపత్రికలో పని చేస్తూ ప్రజల యొక్క ఆదరణ అభిమానాలు పొందారు. మృదువి స్వభావం గల వ్యక్తి. ప్రతి ఒక్కరికి కలుపుకపోయే వ్యక్తిత్వం. మంచికి మారుపేరు, వారు కొనియాడారు తన ఇంటి వద్ద పడిపోగా హనుమకొండ లోని ఏకశిల హాస్పటల్ కు తరలించి అక్కడ వైద్యం అందించగా వైద్యులు అతనికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని అత్యవసరంగా నిమ్స్ కు తరలించాలని కోరగా హుటా హుటిన నిమ్స్ కు తరలించిన తర్వాత వైద్యం అందిస్తుండగా హఠాత్తుగా చనిపోవడం జరిగిందని ఈ వార్త విని దిగ్భ్రాంతి లోనయానని బడే నాగజ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు.వీరి జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోలేవని.. భౌతికంగా మీరు లేకపోయినా, అవి ఎప్పుడు మాతో ఉంటాయి అని అన్నారు మిమ్మల్ని కోల్పోయామన్న వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది.మీకు మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీ తరుపున మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తున్న అన్నారు...వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.

## నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం / ఖమ్మం ప్రతినిధి:

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణకు చేపట్టే అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమంపై సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, లేని పక్షంలో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని అన్నారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం, పోలియో తరహాలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నులి పురుగుల పంపిణీ సమయంలో ఎక్కడైనా విద్యార్థులకు సైడ్ ఎఫెక్ట్ వస్తే చికిత్స అందించేందుకు వైద్య బృందాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 11 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఆగస్టు 18 నాడు అందించాలని అన్నారు.విద్యా సంస్థల బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారికి కూడా తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందేలా కార్యాచరణ చేయాలని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లడానికి ఇవ్వకూడదని, ప్రభుత్వ అధికారుల సమక్షంలోనే మందులు వేయాలని అన్నారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతీ కార్యదర్శులు సైతం తమ గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో దప్పు చాటింపు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న ప్రతి పిల్లవానికి తప్పని సరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ నెల 5 నుండి 8 వరకు మండల స్థాయిలో మండల అధికారులతో మండల టాస్క్ ఫోర్స్ సమావేశాలను చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, 1339 మంది ఆశావర్కర్లు, 1750 అంగన్ వాడి టీచర్లు, 1260 వైద్య సిబ్బంది, 1618 పాఠశాల జూనియర్ కళాశాలల ప్రతినిధులు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నులి పురుగుల నివారణ కోసం మందుల పంపిణీ కార్యక్రమం కోసం వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జూనియర్ కళాశాలల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరికీ ఆగస్టు 11న నులి పురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఆగస్టు 11న వేయని వారికి ఆగస్టు 18 నాడు మాప్ అప్ డే సందర్భంగా మందులు వేయాలని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 పిల్లలకు, 1263 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 334 ప్రైవేట్ పాఠశాలలు,



జూనియర్ కళాశాలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







**నల్గొండ (అక్షర కలం ప్రతినిధి) :**

రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ లను సవాల్ గా తీసుకొని సందర్శించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, ఇతర ప్రాధామ్య పథకాలకు అత్యంత ప్రాధాన్యత త ఇస్తున్నదని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పథకాలు వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ పాఠశాలలను సందర్శించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్య, వైద్యం, స్థానిక పరిపాలన అంశాలలో మండలాల ప్రత్యేక అధికారులది కీలకపాత్ర అని అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కాగా ఈ సోమవారం 99 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు సంబంధించిన 43, రెవెన్యూ శాఖకు సంబంధించి 56 పిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు ,డిఆర్డిఓ నాగిరెడ్డి, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి , జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను స్వీకరించారు.

# మా భూమిని మాకు ఇప్పించండి

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## విలేకరుల సమావేశంలో బాధితుడు అలవాల కృష్ణయ్య..



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: అన్నదమ్ములుగా ఉమ్మడిగా కొనుక్కున్న భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలవాల కృష్ణయ్య కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలవాల కృష్ణయ్య మాట్లాడారు. ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన అలవాల బసవయ్య, అలవాల కృష్ణయ్య అన్నాదమ్ములు. వీరు ఉమ్మడిగా భూమిని కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్న క్రమంలో అలవాల బసవయ్య తమ్ముడు కృష్ణయ్య భూమిని తెలియకుండా ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తెలిసి అడిగినందుకు తనతో పాటు తన కూతుల్లపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ విషయమై స్థానిక కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. తన కూతురు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని, ఖమ్మం పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపాడు. తన భూమిని అక్రమ ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తనను చంపేందుకు ప్లాన్ ప్రకారం దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పించాలని కృష్ణయ్య జిల్లా అధికారులను వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో కందిమల్ల రత్నకుమారి, బసవయ్య, అలవాల మణి, కందిమల్ల కృష్ణయ్య, గూడ బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగపడే ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి తక్షణమే పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా ఈ వాహనం పూర్తి సదుపాయాలతో కూడిన మొబైల్ ల్యాబ్ గా పనిచేస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి, ఆయా ప్రదేశంలో లభించిన అన్ని రకాల సాక్ష్యాలను (ఫింగర్‌ప్రింట్స్, రక్తపు నమూనాలు, ఇతర ఆధారాలు) సేకరించి, ప్రాథమిక విశ్లేషణలు చేసే ఈ వాహనం నేర పరిశోధనలో చాలా ముఖ్యమైనదని అన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, డాక్టర్ వి. నాగలక్ష్మి (శాస్త్రీయ అధికారి) కె. సుధాకర్ (శాస్త్రీయ అధికారి)కె. నరసింహ (అసిస్టెంట్ డైరెక్టర్)ఆర్ ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగులుమీరా, పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 99 ధరఖాస్తులు...

## అల్బెండాజోల్ టాబ్లెట్ ద్వారా పిల్లలలో నులిపురుగుల నివారణ....

## నిరుద్యోగులకి పోర్టల్ ద్వారా ఉద్యోగ సమాచారం....

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







**అక్షర కలం ప్రతినిధి:**

అల్బెండాజోల్ టాబ్లెట్ తీసుకోవటం ద్వారాపిల్లలలో నులిపురుగులను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించి పిల్లలలో బలహీనత, రక్తహీనత, ఆకలి లేకపోవడం వంటి సమస్యలకు లోనవుతారనిప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 11 న "జాతీయ డీవార్మింగ్ డే" నిర్వహిస్తుందని తెలిపారు. డి ఈ ఓ, డి ఎం హెచ్ ఓ, డి డబ్ల్యూ ఓ, రెసిడెన్సీయల్ కో ఆర్డినేటర్లు సమన్వయము చేసుకుంటూ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, హాస్టల్ వార్డెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో,రెసిడెన్సీయల్ హాస్టల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి వైద్య సిబ్బంది ద్వారా అల్బెండాజోల్ టాబ్లెట్లు అందించాలని ఆదేశించారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ రంగంలో ఉద్యోగ సమాచారం కొరకు %ణజుజు% (డిజిటల్ ఎంప్లయ్ మెంట్ ఎక్స్చేంజి ఆఫ్ తెలంగాణ ) అనే ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. తదుపరి పోస్టల్ ని ఆవిష్కరించారు. జిల్లా అధికారులు తమ శాఖ అభివృద్ధి పనులపై అలాగే తమకి కేటాయించిన హాస్టల్స్ పాఠశాలలను తరువుగా క్షేత్ర స్థాయి లో పరిశీలించి తమకి నివేదిక అందచేయాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 57 ధరఖాస్తులు, ఎంపిడిఓ లకి 12 ధరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 7 ధరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి 6 దరఖాస్తులు మిగిలిన 17 ధరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవి వచ్చాయని, మొత్తం 99 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించుట కొరకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గడపకు అందించాలి

## మునుగోడు నియోజకవర్గానికి 70 ఎమ్ ఎల్ డి అవసరం

## లింగోటం నుండి 70 ఎమ్ ఎల్ డి తీసుకునేలా ప్రణాళిక

## ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని పట్ల నిబద్ధత ఉన్న అధికారులే ఇక్కడ ఉండండి, టైం పాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దు

## ఇకనుండి ప్రతినెల తాగునీటి సరఫరా పైన సమీక్ష నిర్వహిస్తా

## ..... మిషన్ భగీరథ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు



**(అక్షర కలం ప్రతినిధి):**

మునుగోడు నియోజకవర్గానికి సరిపడా శుద్ధిచేసిన త్రాగునీరు అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డి నీటిని తీసుకోవాలన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.. ప్రస్తుతం లింగోటం వద్ద 70%ఎశ్రీ౧% నీరు లభిస్తున్నప్పటికీ దేవరకొండ నియోజకవర్గం కూడా ఇక్కడినుండే తాగునీటి సరఫరా అవుతుంది.. అయితే దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 %ఎశ్రీ౧% నీటిని అందించే విధంగా నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు.. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ లెక్కల కంటే అత్యధికంగా జనాభా నివసిస్తున్నారని పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదన్నారు.. చౌటుప్పల్ మున్సిపాలిటీ నారాయణపూర్ మండలాలకు ప్రతిరోజు సరిపడా శుద్ధి చేసిన తాగునీటి అందించాలంటే లింగోటం నుండి 70%ఎశ్రీ౧% నీటిని తీసుకోవాల్సి ఉంటుందన్నారు.. కాంటురు రేఖల ప్రకారం లింగోటం నుండి అందించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు.. గ్రామాలలో శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీరు అందించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపైనే ఉందని.. బోర్ వాటర్, మిషన్ భగీరథ వాటర్ వేర్వేరు పైపులైన్ల ద్వారా అందించాలన్నారు.. గ్రామాలలో నీటి సరఫరా ఎలా ఉంది, మిషన్ భగీరథ నీటికి ప్రత్యేకమైన వాటర్ ట్యాంకులు ఉన్నాయా లేవా, మిషన్ భగీరథ నీరు ప్రతి నివాసానికి పంపిణీ చేసే విధంగా ప్రపోజెన్సు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు... నీరే మనిషికి జీవనాధారం అని శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల ప్రజలు 90% రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి తక్కువ తిని ఎక్కువ నీరు తాగితేనే ఆరోగ్యంగా ఉంటారని ఎక్కువ నీరు తాగాలంటే మిషన్ అధికారులు బాగా పనిచేయాలని చురకలు అంటించారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని పట్ల నిబద్ధత ఉన్న అధికారుల ఇక్కడ ఉండాలని టైంపాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దని హెచ్చరించారు... ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన గురుదర బాధ్యతలు మిషన్ భగీరథ అధికారులు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు.. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని.. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇప్పటినుండి ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తామన్నారు... ఈ సమీక్ష సమావేశంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో పాటు ఈఈ భువనగిరి కరుణాకరన్, ఈఈ లక్ష్మీనారాయణ, ఈ ఈ శాంతి కుమారి, డిఈ లు దీన్ దయాల్, సంపత్ లు, ఏఈలు పాల్గొన్నారు...

# ఫుడ్ పాయిజన్ నుంచి విద్యార్థినీలను రక్షించిన మట్టా సైన్యం

**అక్షర కలం/ కల్లూరు :**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాలతోనాలుగు బృందాలుగా ఏర్పడి సొంత కాన్వాయ్ లో సుమారు 50 మందికి పైగా విద్యార్థినిలను సమయానికి ప్రభుత్వ దవాఖానాలో చేర్పించి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే మట్టా సైన్యం..!ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో కదిలిన కాంగ్రెస్ సైన్యం ఎస్టి హాస్టల్ గిరిజన విద్యార్థినీలు క్షేమంగా బయటపడేందుకు అహర్నిశలు శ్రమించి వారిని స్వయంగా తమ కన్న బిడ్డలల ఎత్తుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన నాయకుల ఔదార్యం, కార్య దక్షిత, ఆపదలో ఉన్న పసి పిల్లలపై వారికున్న కల్మషం లేని ప్రేమ అనురాగాలు ఈ ఒక్క సంఘటన లో వెలుగులోకి వచ్చాయి,..! కాంగ్రెస్ నాయకుల గ్రాఫ్ అమాంతం ప్రజల్లో విస్తృతంగా చర్చించుకునేలా చేసింది ఈరోజు తెల్లవారుజామున సుమారు 8 గంటల సమయంలో ఎస్టి హాస్టల్ షెడ్యూల్ గిరిజన విద్యార్థినీలకు ఉదయం అల్పాహారం తీసుకున్న కొద్ది క్షణాలకే కడుపునొప్పి, ఆయాసం, వాంతులు వంటి వికారంగా ఊపిరి తీసుకోవడం కష్టం అయిపోయింది, ఏం జరుగుతుందో తెలియని విద్యార్థినిలు, పసిగందులు, తీవ్ర ఆయాసం అస్తవ్యస్తతతో ప్రాణాపాయ స్థితిలో అహనాదాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సమయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారికి సమాచారం అందించారు,, ఆయన ఆదేశాలతో కాంగ్రెస్ సైన్యం మానవతా కోణంలో సుమారు 50 మందికి పైగా విద్యార్థినీలను సురక్షితంగా రక్షించగలిగారు,, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు భాగం నీరజ ప్రభాకర్ చౌదరి దంపతులు, పసుమర్తి చందర్రావు, ఆళ్లకుంట నరసింహారావు, ఏనుగు సత్యంబాబు,తురబ్ ఆలీ, బైర్ల కాంతారావు, దామల సురేష్, వంటి వారు తక్షణం స్పందించి ఎస్టీ గిరిజన విద్యార్థులను హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు,, సమయానికి విద్యార్థినీలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం తోనే ప్రణాపాయస్థితి నుంచి సురక్షితంగా బయట పడ్డారని విద్యార్థినిల తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు,, ప్రజాస్వామ్యంలో ప్రజల ఆపదలో ఉంటే ఒక్కతాటిపై ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో విద్యార్థినిలు తీవ్ర అస్తవస్తతకు గురైన కొన్ని క్షణాలకే ప్రభుత్వ ఆసుపత్రి కి అంబులెన్స్ కంటే ముందు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని యుద్ధ ప్రాతిపదికన ఎస్టి గిరిజన విద్యార్థునీలను సమయానికి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడారు,, ఈ సంఘటనపై సత్తుపల్లి డివిజన పరిధిలో కాంగ్రెస్ నాయకులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి,, ప్రజలు మరియు వారి పిల్లలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే కాంగ్రెస్ క్యాడర్ మొత్తం సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారు,, ఈ సంఘటనపై ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలు సైతం కాంగ్రెస్ క్యాడర్ను చూసి అసూయపడేలా మట్టా సైన్యం పనిచేసింది అంటే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చాకచక్యంగా ఈ సంఘటనపై ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ ఈరోజు కార్యక్రమాలు అన్ని రద్దు చేసుకొని, ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను కొన్ని క్షణాల్లో కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి మరియు ఎస్టీ గిరిజన హాస్టల్ కు పంపించి విచారణ చేయమన్నారు అంటే..! ప్రజలపై వారికున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు...! కష్టం వచ్చినప్పుడే కాదు...? కష్టానికి కంటే ముందే కాంగ్రెస్ నాయకులు ప్రజల గుమ్మం ముందు ఉంటారన్నది.. ప్రజల్లో మరింత విశ్వాసాన్ని ఈ ఒక్క సంఘటన ద్వారా మట్టా సైన్యం నిరూపించారు..! ఏదేమైనా రాజకీయాల్లో పార్టీలకతీతంగా ప్రజలకు అత్యవసర సమయంలో కాంగ్రెస్ కేడర్ తో పాటు సీనియర్ నాయకులంతా ఒక్కతాటిపై విద్యార్థినిల ప్రాణాలు నిలబెట్టడంపై ప్రజల నుంచి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి,



అక్షరకలం

APTELRNI No. 2009/27246

# దివంగత నేత శిబుసోరెన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి.. గుత్తా సుఖేందర్ రెడ్డి...



**నల్లగొండ /అక్షర కలం:**

జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి, జార?ండ్ ముక్తిమోర్చా అధినేత శిబుసోరెన్ మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన సంపూర్ణ మద్దతునిచ్చారని, ఆదివాసీలు,పేదలకు చేసిన సేవలు చిరస్మరణీయమని తన సంతాప సందేశంలో ఆయన పేర్కొన్నారు. రాజ్యసభకు 2 మార్లు ప్రాతినిథ్యం వహించిన రాజకీయ యోధుడని,జార్ఖండ్ ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలందించారని తెలిపారు . ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ , దివంగత నేత శిబుసోరెన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రార్థించారు .

# కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

**ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం**

**లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం**

**న్యూఢిల్లీ,**

కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు.

# నల్గొండను విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాము

## నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు రాష్ట్రంలోనే మొదటి స్కూల్ కావాలి- రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.





**నల్లగొండ/ అక్షర కలం ప్రతినిధి:**

నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు.నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు.రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని,విద్య ,ఉపాధిలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా, బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికిచర్యలుతీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25 ఎకరాలలో నిర్మించనున్నామని, ఈ పాఠశాలలో మంచి ఫ్యాకల్టీ తో పాటు, అన్ని వెసులుబాట్లు ఉంటాయని, పాఠశాల భవనాలు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు మంచి స్థలాన్ని గుర్తించడం జరిగిందని, త్వరలోనే అక్కడ శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రొఫెషనల్ గా తయారవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ పాఠసాల విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండ లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు.అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి "ఇందిరా భవన్"గా నామకరణం

**నల్లగొండ (అక్షర కలం ప్రతినిధి) :**

నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించారు.పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని ,రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి "ఇందిర భవన్" అని నామకరణం చేసినట్లు వెల్లడించారు.నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతేకాక ఆయా నియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు.కిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో ,పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లేములకు నీటిని నింపినట్లే నార్కెట్పల్లి పెద్ద చెరువును కూడా నీటితో నింపి పూర్వ వైభవం తీసుకువచ్చి, కట్టను పట్టిష్టపరచడమే కాక ,పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నామన్నారు. కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రాహ్మణవెల్లేముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా కట్టనున్నామని వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రధాన రహదారి నుండి వై టి పి ఎస్ కు వెళ్లే రహదారి నిర్మాణానికి 260 కోట్ల రూపాయలతో టెండర్లు పూర్తి అయ్యాయని, భూసేకరణకు సంబంధించి 31 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, కింది భాగంలో సర్వీస్ రోడ్, మధ్యలో ఎన్‌హెచ్-65 మార్గం అనుసంధానమవుతుందని, దానిపైన మెట్రో రైలు మార్గం ఉంటుందన్నారు. ఈ విషయంపై ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఎలివేటెడ్ కారిడార్ కి సంబంధించి ప్రతిపాదనలతో పాటు, ఎన్ హెచ్ 65 ను 8 లైన్లలో విస్తరించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేశామన్నారు.విజయవాడ-హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ని కూడా నల్గొండ మధ్యలో పోయే విధంగా మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏ ఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని,వచ్చే వారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ఎల్ బి,ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా , బ్రహ్మంగారిమఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే నల్గొండ మీదుగా గ్రీన్ఫీల్డ్ రహదారి కార్నర్ నుండి కాకుండా నల్గొండ మధ్యలో వెళ్లేలా చూడాలని కోరారు. బ్రాహ్మణ వెల్లేముల ,ఉడుమర్లవద్ద ఆర్వో బీసీలు మంజూరు చేయాలని కోరారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.









Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955